UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education
Advanced Subsidiary Level and Advanced Level

**TELUGU** **8690/02, 9690/02**

Paper 2 Reading and Writing

October/November 2006

**1 hour 45 minutes**

Additional Materials: Answer Booklet/Paper

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer **all** questions.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
You should keep to any word limit given in the questions.
Dictionaries are not permitted.

At the end of the examination, fasten all your work securely together.
The number of marks is given in brackets [ ] at the end of each question or part question.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకిచ్చిన ప్రత్యుత్తర పత్రంలోని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.

నిర్దేశించిన స్థలాల్లో ప్రత్యుత్తరపత్రం/పత్రసంపుటి మీద మీపేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.

ప్రత్యుత్తర పత్ర సంపుటిలో కాగితం రెండువైపులా రాయండి. ముదురు నీలం లేదా నలుపురంగు సిరాకలాలనే వాడండి.

స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడవలదు.

అడిగిన ప్రశ్నలన్నిటికీ జవాబులు రాయండి.

అందించిన ప్రత్యుత్తరపత్రంలో మీ జవాబులను **తెలుగులో** రాయండి.

ప్రశ్నల్లో సూచింపబడిన పదపరిమితిని పాటించండి.

ఒకటికన్నా ఎక్కువ ప్రత్యుత్తరపత్రాలను వాడినపుడు చివరకు వాటినన్నిటిని ఒకటిగా గుదికూర్చి కట్టండి.

పదకోశాలు అనుమతింపబడవు.

ప్రతిప్రశ్నకు లేదా ప్రశ్నాంశానికి చివర కుండలీకరణపు [ ] గుర్తుల్లో గుణములు సూచింపబడినవి.

This document consists of **6** printed pages and **2** blank pages.


© UCLES 2006

UNIVERSITY *of* CAMBRIDGE
International Examinations

**[Turn over**

www.theallpapers.com

## విభాగం 1

ముందుగా ఈ మొదటిపాఠ్యాన్ని చదివి, ఆ తరువాత అడిగిన ప్రశ్నలకు **తెలుగు**లో జవాబులు రాయండి.

### ఆదిలాబాద్

గోదావరి నదీమతల్లిని సాదరంగా తెలుగు వాకిటకు ఆహ్వానిస్తున్న స్వాగతతోరణంగా ఆదిలాబాద్ జిల్లాను అభివర్ణించవచ్చు. చదువుల తల్లి సరస్వతీదేవి ఆలయం ఈ జిల్లాలోనే ఉంది. గోదావరి నుండి ఆవిర్భవించిన ప్రాణహితను పొదువుకున్నదీ జిల్లా. కొయ్యబొమ్మలకు సైతం ప్రాణప్రతిష్ఠ చేసే కళాకారులు ఇక్కడే ఉన్నారు. ఉవ్వెత్తున ఎగిసిపడే జలపాతాలు, కొత్త వెలుగుల్ని విరజిమ్మే నల్లరేగడి నేలలు, నల్లబంగారాన్ని అందించే బొగ్గుగనులు, అప్యాయంగా ఆదరించే పల్లెసీమలు... ఇదీ ఆదిలాబాద్ జిల్లా భౌగోళిక చిత్రపటం. ఒక్కసారి వివరాల్లోకి వెళితే...

**బాసర** : తెలుగువారందరికీ, ఆ మాటకొస్తే భారతీయులందరికీ, బాసర పేరు సుపరిచితం. అక్షరాల అధిదేవత, జ్ఞానప్రదాయిని శ్రీ సరస్వతీదేవి వెలసిన పుణ్యభూమి ఈ గ్రామం. ఇక్కడి వాతావరణం ఎంతో దివ్యంగా ఉంటుంది. తరతరాల చరిత్రను పదిలంగా మూటగట్టుకున్న బాసరకు వేదవ్యాసుడి వల్ల ఆ పేరు వచ్చింది. తొలుత ఇది వ్యాసపురి. అనంతర కాలంలో ఇది బాసర లేదా వాసరగా మారింది. ఇక్కడొక స్థలపురాణం వ్యాప్తిలో ఉంది. మహాభారత యుద్ధంలో అపారమైన రక్తపాతం సంభవించింది. దీనితో వేదవ్యాసుడు కలత చెందాడు. మానసిక ప్రశాంతత కోరుతూ దక్షిణాదికి పయనమయ్యాడు. బాసరప్రాంతంలో తన ధ్యానాన్ని ఆరంభించాడు. అప్పుడాయనకు ముగురమ్మల మూలపుటమ్మ దర్శనమిచ్చింది. మూడు పిడికిళ్ళ ఇసుకను తీసుకొని రావలసిందిగా ఆమె వ్యాసుడిని ఆదేశించింది. వ్యాసుడు జగన్మాత ఆజ్ఞను శిరసావహించాడు. వ్యాసుడు తీసుకొనివచ్చిన మూడు పిడికిళ్ళ ఇసుక మూడు పవిత్ర రూపాల్ని పొందింది. సరస్వతి, లక్ష్మి, కాళీమాతలు ఆవిర్భవించారు. ఇప్పుడా ముగ్గురు మూర్తులు పూజలందుకుంటున్నారు. భక్తులకు వరాల్ని అందిస్తున్నారు. ప్రధానదేవత వాగ్దేవత సరస్వతీమాత. పసిపిల్లలకు ఆ తల్లిముందు అక్షర శ్రీకారం చేయించడం తెలుగువారి సంప్రదాయం. వాగ్దేవి చల్లని కరుణకోసం ఇక్కడ కొంతమంది ధ్యానం చేస్తూ ఉంటారు. బాసరలో శివరాత్రికి ఉత్సవాలు జరుగుతాయి. వ్యాసపూర్ణిమ, వసంతపంచమి, దసరా నవరాత్రుల సందర్భంగా కూడా బ్రహ్మాండమైన పండుగ వాతావరణం ఉంటుంది. ఇక్కడికి సమీపంలో ఉన్న గోదావరి నదిలో భక్తులంతా స్నానాలు చేస్తారు. వేదవతిశిల, అష్టతీర్థం బాసరలో దర్శించవలసిన ఇతర ప్రదేశాలు. ఇది వరలో బాసర వెళ్ళాలంటే కొంత ఇబ్బందిగా ఉండేది. రైలుమార్గం మాత్రమే ఉండేది. ఇప్పుడు గోదావరిపై బ్రిడ్జి కట్టారు. బస్సు సౌకర్యం ఏర్పడింది.

**కౌసలాపూర్** : ఆదిలాబాద్‌కు 32 కిలోమీటర్ల దూరంలో ఉన్న కౌసలాపూర్‌లో నాగోబా ఆలయం ఉంది. శేషనాగ ప్రతిమ ఇక్కడి దైవం. గోండు తెగకు చెందిన ఆదివాసీల ఇష్టదైవం నాగోబా ఇక్కడ పూజ లందుకుంటాడు. ఆదిలాబాద్‌తో పాటు మహారాష్ట్ర నుండి కూడా భక్తులు వస్తుంటారు. పుష్యమాసంలో జాతర జరుగుతుంది.

**కుంతల జలపాతం** : జలజల ఉరికి ఎత్తునుండి కిందికి దుమికే జలపాతం ఇక్కడే ఉంది. 45 మీటర్ల ఎత్తునుండి పడే జలధారలు చూపరుల్ని అమితంగా ఆకట్టుకుంటాయి. దీన్ని కడెం జలపాతం అని కూడా పిలుస్తారు. జలపాతం నుండి పడిన నీటిధారలు కడెంనదిలో అలిసిపోయి అడవిదారుల గుండా పయనిస్తాయి. చలికాలంలో జలపాతపు అందం పదింతలవుతుంది. సమీపంలో శివుని విగ్రహం ఉంది. ఈ దేవుణ్ణి సోమేశ్వరస్వామి అని పిలుస్తారు. మహాశివరాత్రి రోజు ఎంతోమంది భక్తులు వస్తూ ఉంటారు.

**నిర్మల్** : కొయ్యబొమ్మల పేరెత్తగానే కొండపల్లితో పాటు నిర్మల్ పేరు గుర్తుకు వస్తుంది. ఈ పట్టణంలో ఎంతోమంది అద్భుత కళాకారులున్నారు. వీరు మెత్తని కలపను వాడి పలురకాలైన బొమ్మల్ని, పెయింటింగ్స్‌ను తయారు చేస్తారు. పళ్ళు, జంతువులు, బొమ్మల తయారీలో నిర్మల్ ప్రపంచప్రఖ్యాతి పొందింది. గతంలో



www.theallpapers.com

నిజాంనవాబు ఆధ్వర్యవంలో పనిచేసిన కొందరు ఫ్రెంచి ఇంజనీర్లు ఇక్కడొక కోటను నిర్మించారు.

**ప్రాణహిత అభయారణ్యం** : ప్రాణహిత ప్రవహించే ప్రాంతం అతి పురాతన దక్కన్ పీఠభూమి. ఇక్కడొక అభయారణ్యం ఉంది. దీని వైశాల్యం 136 చ.కి.మీటర్లు. ఇందులో 2.18 చ.కి.మీటర్ల ప్రాంతంలో దట్టమైన టేకు అడవి వ్యాపించింది. ప్రాణహిత పరీవాహక ప్రాంతంలోని బండరాళ్ళకు లెక్కలేనన్ని సంవత్సరాల వయసు ఉంది. ప్రాచీన శిలాజాలు, చరిత్రపూర్వయుగకాలంనాటి ఇతర అవశేషాలు ఇక్కడున్నవి. ఎలుగుబంటి, అడవిపిల్లి, పులి, సివంగి, అడవికుక్కలు, హైనా వంటి రకరకాల జంతువులు అభయారణ్యంలో విహరిస్తూ ఉంటాయి. రకరకాల బాతులు, ఇతర పక్షిజాలం ఇక్కడ తిరుగాడుతాయి.

**1** దిగువ పేర్కొన్న అర్థవివరణలకు బాగా సరిపోయిన పదాలు/పదబంధాలు మీది పాఠ్యంలో ఉన్నవి. వాటిని గుర్తించి రాయండి.

మాదిరి : నల్లబంగారం

ఉత్తరం : మేలిమి బంగారం ( ); రాక్షసిబొగ్గు (✔); అభ్రకం ( ).

(అ) *ఆవిర్భవించిన* : ఆవిరిగామారిన ( ); పుట్టిన ( ); గడ్డకట్టిన ( ) [1]

(ఆ) *శిరసావహించాడు* : తలదాల్చాడు ( ); నమస్కరించాడు ( ); తిరస్కరించాడు ( ) [1]

(ఇ) *వాగ్దేవత* : లక్ష్మి ( ); పార్వతి ( ); చదువుల తల్లి ( ) [1]

(ఈ) *పదింతలవుతుంది* : అధికం ( ); తక్కువ ( ); అంకెలు ( ) [1]

(ఉ) *అధ్వర్యవంలో* : యజ్ఞంలో ( ); యాజమాన్యంలో ( ); దారిలో ( ) [1]

[మొత్తం గుణములు 5]

**2** కింది గీట్లు గలవానిని ప్రశ్నించినవిధంగా భాషారూపాలను మార్చి, వాక్యాలను సరిచేసి రాయండి.

మాదిరి : కళాకారులు ఇక్కడే ఉన్నారు. (ఏకవచనంలోకి మార్చిరాయండి)

ఉత్తరం : కళాకారుడు ఇక్కడే ఉన్నాడు.

(అ) మూడు పిడికిళ్ల ఇసుక (సంఖ్యావాచకాన్ని ఒక అని మార్చి రాయండి) [1]

(ఆ) ముగ్గురు మూర్తులు పూజలందుకొంటున్నారు. భక్తులకు వరాల్ని అందిస్తున్నారు.
(వ్యాకరణ రూపాన్ని మార్చకుండా ఈ రెండువాక్యాలను ఒక్కవాక్యంగా మార్చి రాయండి.) [1]

(ఇ) ఆదిలాబాద్‌తో పాటు మహారాష్ట్ర నుండి కూడా భక్తులు వస్తుంటారు.
(ఈ వాక్యాన్ని వ్యాకరణ రూపం మార్చకుండా రెండు సంపూర్ణ వాక్యాలుగా విడదీసి రాయండి.) [1]

(ఈ) కిందికి దుమికే (వ్యతిరేక పదాలను ప్రయోగించండి) [1]

(ఉ) ఈ దేవుణ్ణి సోమేశ్వరస్వామి అని పిలుస్తారు. (ఈ దేవుడికి అనే రీతిగా ప్రత్యయరూపాన్ని ప్రయోగించి వాక్యాన్ని సరిచేసి రాయండి). [1]

[మొత్తం గుణములు 5]


www.theallpapers.com

3 మీది పాఠ్యంలోని వాక్యాలనే మక్కికిమక్కీ దించకుండా కింది ప్రశ్నలకు **తెలుగు**లో మీసొంత వాక్యాలలో ప్రత్యుత్తరాలు రాయండి.

(ప్రతి ప్రశ్న చివర గుణములు గుర్తించబడినవి. భాషాపాటవానికి అదనంగా 5 గుణములున్నవి. వెరసి ఈ ప్రశ్నకు మొత్తం 15+5 = 20 గుణములు).

(అ) ఆదిలాబాద్ అనే పాఠ్యంలో మీరు గుర్తించిన మూడు నదులపేర్లు రాయండి. [3]

(ఆ) బాసర విషయమై మీరు సేకరించిన నాలుగు ముఖ్యాంశాలను వివరించండి. [4]

(ఇ) ఆదిలాబాద్ పాఠ్యంలో గుర్తింపదగిన నాలుగు ప్రధానాంశాలను పేర్కొనండి. [4]

(ఈ) ఆదిలాబాద్ పాఠ్యంలో పేర్కొనదగిన రెండు ప్రముఖ దేవాలయాలను పేర్కొనండి. [2]

(ఉ) అభయారణ్యాలంటే ఏమిటి ? వాటి సంరక్షణ వల్ల ప్రయోజనమేమిటి ? [2]

(భాషాపాటవానికి : 5)

[మొత్తం గుణములు 20]

© UCLES 2006



www.theallpapers.com

## విభాగం 2

ఇప్పుడు ఈ దిగువనున్న రెండోపాఠ్యాన్ని చదివి, ఆ తరువాత అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

### కరీంనగర్

తేటతెనుగును అందించిన కమ్మని తెలుగుతోట కరీంనగర్ జిల్లా. ఈ సీమ రమారమి రెండు వేల సంవత్సరాల చరిత్రకు మౌనసాక్షిగా నిలిచింది. శాతవాహనుల నాణేలు కోటిలింగాలలో దొరికాయి. కాకతీయుల ఆనవాళ్ళు ప్రతి గ్రామంలోనూ కన్పిస్తాయి. తెలుగుసీమలో ఉంటూనే, కన్నడ కవిత్వకస్తూరిని పండించిన 'పంప' వంటి మహాకవులకు ఆశ్రయాన్ని అందించిన మనస్విని కరీంనగర్ జిల్లా.

**ధర్మపురి** : గోదావరీనదీతీరాన వెలసిన పరమపవిత్ర పుణ్యక్షేత్రం ధర్మపురి. బలివర్మ అనే ఒక రాజు పూర్వకాలంలో ఇక్కడ ధర్మదేవతా యుద్ధం చేశాడట. ప్రజానీకం యావత్తూ త్రికరణశుద్ధితో ధర్మమార్గాన్ని అవలంబించాలన్నదే ఈ యజ్ఞ సంకల్పం. ధర్మయజ్ఞం జరిగిన ప్రదేశమే ధర్మపురిగా మారిందని స్థలపురాణం చెబుతోంది. ఇక్కడ అతి పురాతనమైన లక్ష్మీ నృసింహస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయం క్రీ.శ. 13వ శతాబ్దిలో నిర్మాణమైంది. తనను కొలిచిన వారిపై అపార కరుణాకటాక్ష వీక్షణాల్ని ప్రసరించే లక్ష్మీ నరసింహస్వామిని దర్శించేందుకు వేలాదిమంది భక్తులు మన రాష్ట్రంతో పాటు, పొరుగు రాష్ట్రాల నుండి కూడా తరలివస్తారు. "దుష్ట సంహార నరసింహ దురితదూర" అనే మకుటంతో శతక రచన చేసి, తెలుగు సాహిత్య చరిత్రలో ప్రత్యేకస్థానాన్ని పొందిన శేషప్ప ధర్మపురిలో నివసించాడు. ధర్మపురిలో శ్రీ వేంకటేశ్వర, రామలింగేశ్వర ఆలయాలు కూడా ఉన్నాయి. శివ, విష్ణుమూర్తులు పక్కపక్కనే ఉండడం ధర్మపురి ప్రత్యేకత.

**వేములవాడ** : ఉత్తర తెలంగాణావాసులు అమిత భక్తిశ్రద్ధలతో పూజించే "రాజన్న" వెలసిన పుణ్యప్రదేశం వేములవాడ. రాష్ట్రం నలుమూలల నుండి, రాష్ట్రేతర ప్రాంతాల నుండి కూడా భక్తులు ఈ క్షేత్రానికి వస్తూ ఉంటారు. ప్రత్యేకమైన మొక్కుబడులు చెల్లించే సంప్రదాయం ఇక్కడ కన్పిస్తుంది. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని చాళుక్య రాజులు నిర్మించారు. 750-973 కీ.శ. నడుమకాలంలో ఈ ఆలయ నిర్మాణం జరిగి ఉంటుందని ఒక అభిప్రాయం. పలు ఆలయాల నిలయం వేములవాడ. ఇక్కడి ధర్మకుండంలోని నీటిలో చక్కని ఔషధ గుణాలున్నట్లు చెబుతారు. భక్తులంతా తొలుత ఇందులో స్నానం చేస్తారు. అటు తర్వాత రాజన్నను పూజిస్తారు.

**కాళేశ్వరం** : తెలుగుసీమను పూర్వం 'త్రిలింగదేశం' గా వ్యవహరించేవారని ఒక అభిప్రాయం ఉంది. రాష్ట్రంలోని మూడు సరిహద్దు ప్రదేశాల్లో వెలసిన ప్రసిద్ధ శివాలయాల కారణంగా త్రిలింగదేశమనే పేరు వాడుకలోకి వచ్చింది. వీటిలో కాళేశ్వరం ఒకటి. మిగతా రెండు శ్రీశైలం, ద్రాక్షారామం. కరీంనగర్ పట్టణానికి 130 కి.మీ. దూరంలో దట్టమైన అడవుల మధ్య ఉన్న కాళేశ్వరాలయానికి ఎన్నో ప్రత్యేకత లున్నాయి. గోదావరి ప్రాణహితలు ఇక్కడే కలుసుకుంటాయి.

**ధూళికట్ట** : పెద్దపల్లి పట్టణానికి దగ్గరలో ఉన్న ఈ పల్లెటూరు వెనుకటి శాతవాహనుల కాలంలో అపూర్వ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆంధ్రదేశంలోని ప్రాచీన జనావాస ప్రాంతాల్లో ధూళికట్ట ఒకటి. ఇది ఒకనాటి మేటి బౌద్ధక్షేత్రం. ప్రపంచంలోని బౌద్ధ ప్రముఖులంతా ఈ గ్రామాన్ని సందర్శించినట్లు చెబుతారు. ఇక్కడ శాతవాహనులనాటి బౌద్ధస్తూపాలు లభించాయి. ప్రతిఏటా జనవరి నెలలో ఇక్కడ శాతవాహన ఉత్సవం జరుగుతుంది.

**మంథని** : ఈ గోదావరీతీర పట్టణానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. పూర్వకాలంలో దీన్ని మంత్రకూటమనే పేరుతో పిలిచేవారట.

అప్పటిరోజుల్లో ఇది ప్రముఖ బౌద్ధ, జైన కేంద్రంగా ఉండేది. ఇక్కడ వేదవిద్యాధ్యయనం చక్కగా జరిగేది. ఇప్పటికీ ఎంతోమంది వేదపండితులున్నారు. శైలేశ్వర, లక్ష్మీనారాయణ, ఓంకారేశ్వర, మహాలక్ష్మి ఆలయాలున్నాయి.


www.theallpapers.com

**శివరాం అభయారణ్యం** : ఇది మంథని అటవీ ప్రాంతంలో ఉంది. గోదావరినదిలో తిరుగాడే బురదనీటి మొసళ్ళు ఇక్కడ విరివిగా కన్పిస్తాయి. టేకు వృక్షసంపద ఉంది. కొండచిలువలు, ఇతర వివిధరకాలైన జంతుజాతులు అభయారణ్యంలో తిరుగాడుతాయి.

శాతవాహన, కాకతీయ, చాళుక్య, అసఫ్‌జాహీ వంశీయులైన రాజుల పాలనలో వివిధ సాంస్కృతిక సమ్మేళనాలతో ముందుకు సాగిన కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తే రెండువేల సంవత్సరాల తెలుగు జీవన వికాసాన్ని పూర్తిగా అవగాహన చేసుకున్నట్టే లెక్క.

**4** కింది ప్రశ్నలకు **తెలుగు**లో జవాబులు రాయండి. పాఠ్యంలోని వాక్యాంశాలనే మక్కికి మక్కీ దించకుండా మీ సొంత వాక్యాలలో రాయండి.

(ప్రతి ప్రశ్న చివర గుణములు గుర్తించబడినవి. భాషాపాటవానికి అదనంగా 5 గుణములున్నవి. వెరసి ఈ ప్రశ్నకు మొత్తం 15+5=20 గుణములు.)

(అ) కరీంనగర్ జిల్లాలో శాతవాహనుల కాలం నుండీ ప్రసిద్ధి గాంచిన రెండు ప్రదేశాలను పేర్కొని వివరించండి ? [4]

(ఆ) ధర్మపురి ప్రసిద్ధికి కారణమైన రెండు ముఖ్యాంశాలను గుర్తించి రాయండి. [4]

(ఇ) ఉత్తర తెలంగాణా సీమవాసుల్లో 'రాజన్న' అనేపేరు విరివిగా వినిపిస్తుంది. దీనికి కారణమేమిటి? [2]

(ఈ) తెలుగుసీమను గతంలో త్రిలింగదేశంగా పేర్కొనడానికి గల కారణమేమిటి ? [3]

(ఉ) కరీంనగర్ జిల్లా గొప్ప సాంస్కృతిక కేంద్రమని చెప్పడానికి ఏవైనా రెండు కారణాలను వివరించండి? [2]

(భాషాపాటవానికి : 5)

[మొత్తం గుణములు 20]

**5** కింది ప్రశ్నకు **తెలుగు**లో జవాబు రాయండి. మీ ప్రత్యుత్తరం 140 పదాలపరిమితికి మించరాదు.

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ సీమ గొప్పపర్యాటక కేంద్రంగా రాణిస్తున్నదని ఎలా చెప్పగలరు ? [15]

(భాషాపాటవానికి : 5)

[మొత్తం గుణములు 20]



www.theallpapers.com

**BLANK PAGE**



www.theallpapers.com

**BLANK PAGE**

*Copyright Acknowledgements:*

Passage 1 Reprinted with the consent of Sujata Gottipati, Editor, Andhra Pradesh magazine. E-mail: sujata gottipati@yahoo.com
Passage 2 Reprinted with the consent of Sujata Gottipati, Editor, Andhra Pradesh magazine. E-mail: sujata gottipati@yahoo.com

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the University of Cambridge Local Examinations Syndicate (UCLES), which is itself a department of the University of Cambridge.



www.theallpapers.com